# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





## వాళ్లున్నప్పుడు జాగారాలు చేసేటోళ్లం

కాంగ్రెసోళ్ల చీకటి పాలనలో కష్టాలను కండ్లారా చూసినం. అప్పట్లో కరెంట్ ఎప్పుడత్తదో, ఎప్పుడు పోతదో ఎవ్వరికీ తెల్వక పోయేది. దీనికి తోడు మోటర్లు కాలిపోయేటియి. ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయేటివి. అనేక ఇబ్బందులు పడ్డం. వంతుల వారీగా పొలాల్లో జాగారాలు చేసేటోళ్లం. తెలంగాణ అచ్చినంక సీఎం కేసీఆర్ దయవల్ల రైతులంతా సంతోషంగా ఉన్నరు. రైతులపై ఉన్న ప్రేమతో బీఆర్ఎస్ సర్కారు 24 గంటల కరెంట్ ఇత్తంది. ఎప్పుడూ పడితే అప్పుడు బాయి దగ్గరికి పోయి పొలం పారిచ్చుకుంటున్నం. కాంగ్రెసోల్ల మాటలు నమ్మేంత బుద్ధి తక్కువోల్లం కాదు. 3గంటల కరెంట్ ఇచ్చి, 10 హెచ్‌పీ మోటర్లు పెడతామంటే అందరికీ ఎల్లు తదా. ఎవరెన్ని మాటలు చెప్పిన కరెంట్ అందించడంలో సీఎం కేసీఆర్ సారును మించినోరు లేరు. సార్‌కే మేమంతా అండగా ఉంటం.

**- అనవేన సురేశ్, రైతు, కిష్టంపేట (కాల్వశ్రీరాంపూర్)**

## ట్రాన్స్‌ఫార్మర్లు పటపట పేలుతయ్..



నాకు ఎనిమిదేకరాల భూమి ఉన్నది. తెలంగాణ రాక ముందు ఇండ్ల సగం భూమిలనే పంటలేసేది. ఇప్పుడు శ్రీరాంసాగర్ నుంచి నీరు అత్తున్నది. సర్కారు 24 గంటల కరెంట్ ఇత్తన్నది. మొత్తం భూమిల పంటలు తీత్తున్నం. ఎలాంటి ఇబ్బందిలేకుండ అమ్ముకుంటున్నం. నాలుగు రూపాయలు కనిపిత్తున్నయ్. కానీ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల కరెంట్ ఇత్తే సాలని చెబుతున్నడు. ఆయనకేమన్నా ఎవుసం ఉన్నదా? ఉన్నోడైతే గిట్ల మాట్లాడేటోడే కాదు. ఎందుకంటే మూడు గంటల కరెంట్ ఇత్తే రైతులందరూ ఒక్కటేసారి మోటర్లు పెడుతరు. దీంతోటి ట్రాన్స్‌ఫార్మర్లు పటపటా పేలుతయ్. ఇగ వాటిని రిపేరు జేయించేందుకే ఉన్న టైం పోతుంది. మళ్లా పాతరోజులే అత్తయ్. అందుకే రైతులు జాగరుకతతో ఉండాలె. లేకుంటే అరిగోస పడాల్సి వత్తది.

**- చొప్పరి రాజయ్య, మూలసాల, (పెద్దపల్లి టౌన్)**

# కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ ఖతమే



- ఆ పార్టీకి అవకాశమిస్తే మోటర్లకు మీటర్లస్తయి
- తేల్చి చెబుతున్న అన్నదాతలు

కరీంనగర్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కాంగ్రెస్‌కు ఓటేస్తే బతుకు దెరువు కరువైతదని, పదేండ్ల కిందటి చీకటి రాజ్యం మళ్లీ వస్తదని జిల్లా రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా కరెంట్ విషయంలో రైతులు పడిన కష్టాలను గుర్తు చేసుకుంటున్నారు. అప్పట్లో ఇచ్చిన కరెంట్‌తో పంటలు పండక నష్టపోయిన తీరును ఇప్పుడు గ్రామాల్లో రచ్చ బండల వద్ద చర్చకు పెడుతున్నారు. రాత్రి పూట కరెంట్ ఇవ్వడం వల్ల రైతులు అర్ధరాత్రి, అపరాత్రి బాయిల వద్దకు వెళ్తే ఎదురైన భయంకర అనుభవాలను మర్చిపోలేక పోతున్నామని చెప్పుకుంటున్నారు. రాత్రి పూట బావుల వద్దకు వెళ్తే పాములు, కరిచి, గుడ్డెలుగుల దాడులకు గురై, ఆఖరికి కరెంట్ షాక్‌లతో చనిపోయిన రైతులను గుర్తు చేసుకుంటున్నారు. ఇప్పుడు వాళ్ల కుటుంబాలు పడుతున్న బాధలను చూసి చలించి పోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే మూడు గంటల కరెంట్ ఇస్తామని చెబుతుండటంతో రైతులు తీవ్రంగా ఆగ్రహిస్తున్నారు. ఇలాంటి పార్టీకి అధికారం ఇస్తే నిజంగానే మూడు గంటల కరెంట్ ఇస్తుందనే భయం రైతుల్లో వ్యక్తమవుతోంది. కరెంట్ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలను గుర్తు చేసుకుంటున్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే బతుకుదెరువు ఖతమైతదని, బాయిల కాడ నిద్రలు తప్పవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మోటర్లకు మీటర్లు పెడితే భూములు పడావు పెట్టుడేనని చెబుతున్నా. రాష్ట్రంలో ఏ రైతైనా 10 హెచ్‌పీ మోటర్ కొనే పరిస్థితి ఉందా? అని, అంత పెద్ద మోటర్లు, వాటికి అవసరమయ్యే పైపులకు ఖర్చు ఎవరు భరిస్తారని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ వచ్చేదు లేదు.. సచ్చేది లేదుగానీ, పనికిరాని ముచ్చట్లు మాట్లాడుతున్నదని, ఆ పార్టోళ్లను ఎవరూ నమ్మరని స్పష్టం చేస్తున్నారు. ఇప్పుడు పొద్దంతనే అవసరం ఉన్నప్పుడే వెళ్లి కట్క నొక్కితే కరెంట్ వస్తోందని, ఇలాంటి ప్రభుత్వాన్ని కాదని కాంగ్రెస్‌కు ఓటేస్తే తెర్లవుతామనే వాదనలు రైతాంగం నుంచి వినిపిస్తున్నాయి.

## 3 గంటల కరంట్‌తో ఎవుసం నడవదు



కాంగ్రెస్ నాయకులు ఎవుసానికి 3గంటలు కరంట్ సాలు అనడం ఎంతవరకు కరెక్టు. ఎట్లా ఎవుసం చేత్తరో కాంగ్రెసోళ్లకే తెలువాలే. గతంలో గట్లనే కరంట్ ఇయ్యక రైతులను గోస పెట్టిన్రు. గిప్పుడు గిట్ల మళ్లత్తే గట్లనే గత్తరబిత్తర జేత్తరు. గందుకే రైతులెవరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంట లేరు. మల్లా బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి సీఎంగా కేసీఆర్ ఉండాలని కోరుకుంటన్నం. కేసీఆర్ అచ్చినంకనే ఎవుసం ఏ రందీలేకుండా జరుగుతుంది. కరంట్ మొదలు పెట్టి, విత్తనాలు, ఎరువులు, రైతు బంధు, బీమా, ధాన్యం కొనుగోళ్లు అన్ని సక్రమంగా జరుగుతున్నయి. మల్లా కాంగ్రెస్ వస్తే ఇబ్బందులు తప్పవు. గందుకే బీఆర్ఎస్‌నే గెలిపించుకుంటం.

**- ఐరెడ్డి కిశన్‌రెడ్డి, రైతు, కొమిరె (ఓదెల)**

## రేవంత్ పిచ్చిపిచ్చి మాట్లాడుతుండు



రైతులెవరైనా బాయికాడా 3, 5 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటరు. అట్లయితేనే ఖర్చు తక్కువైతది. ట్రాన్స్‌ఫార్మర్ల మీద లోడు పడది. కానీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిస్సపిస్స మాట్లాడుతన్నడు. మూడు గంటల కరెంట్ సాలని ఉచిత సలహాలు ఇత్తున్నడు. మళ్లా మొన్న ఓ టీవీల రైతులు పది హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవలని చెప్పిండు. గట్లయితే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వేయాలి. ఉన్న పైపులు మార్చాలె. అయినా రైతులందరూ ఒక్కటేసారి మోటర్ పెడితే ట్రాన్స్‌ఫార్మర్లు పటాకుల్లా పేలుతయ్. అందుకే కాంగ్రెసోళ్లను రైతులెవరూ నమ్ముతలేరు. వాళ్లత్తే ఉన్న కరెంట్ ఉడగొట్టి ఉత్త కరెంట్ జేత్తరు. అయినా వారికి ఎవుసం జేసేవాళ్లు ఎవరూ ఓటేయ్యరు.

**- నిమ్మతి రమేశ్, అడవిశ్రీరాంపూర్ (ముత్తారం)**

## రేవంత్‌రెడ్డికి అవగాహన లేదు



సీఎం కేసీఆర్ ఎవుసానికి 24 గంటల కరెంట్ ఇత్తుండడంతో రైతులందరూ సంతోషంగున్నరు. రెండు పంటలు పండించుకుంటున్నరు. తెల్లందాక మోటర్ల కాడికి తిరుగుడు గోస తప్పింది. కానీ ఎవుసం గురించి ఏమీ తెలియని కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అమెరికాకు పోయి రైతులకు 3 గంటల కరెంట్ ఇత్తే మత్త యిదంటున్నడు. నాకు మూడు ఎకరాల భూమి ఉన్నది. ఈ మూడు గంటల కరెంట్‌తో పారియ్యాలంటే మూడు రోజులు కూడా సరిపోదు. అవగాహనలేకనే ఆయన అట్ల మాట్లాడుతున్నడు. ఆయన వచ్చేదున్నదా..పోయేదున్నదా. కానీ ఉద్దెర మాటలతో రైతులను ఆగం పట్టిత్తున్నరు. ఆయనకు 30 తారీఖునాడు ఓటుతోనే బరాబార్ ఓటుతోనే బుద్ధి చెబుతం.

**-ముప్పిడి కిషన్‌రెడ్డి, రైతు, సుద్దాల (సుల్తానాబాద్ రూరల్)**

## 3 గంటల కరెంటిత్తే నిండా మునుగుడే..



పదేండ్ల కింద రోజుకు ఎడేనిమిది గంటల కరెంటు ఇస్తేనే మస్తు గోసపడ్డం. వానకాలంలోనే ఏసిన పంట ఎండిపోయేది. తెచ్చిన అప్పులు పెరిగిపోయేది. ఎసంగి ఎవుసాన్ని మర్చిపోయినం. ఇక 3 గంటల కరెంటు ఇస్తే ఎవుసం బందు చేసుడేనా..? కాంగ్రెస్, టీడీపీ పాలించనప్పుడు నడిజాం రాత్రి కరెంటు వస్తే రాత్రి పురుగు బుషిని లెక్క చేయకుండా పాణాలకు తెగించి మోటరు చాలు పెట్టేందుకు వెళ్లేది. లో కరెంటుతో అంగలార్చినం. పంటకు రెండు మూడుసార్లు మోటర్లు, ట్రాన్స్ ఫార్మర్లు కాలేది. వీటిని మంచిగా చేయించాలంటే మూడు నాలుగు రోజుల పట్టేది. అలోగా పండి ఎండిపోయిదే. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కండ్ల ముందే ఎండిపోతుంటే కంటనీరు పెట్టుకున్నాం. కానీ తెలంగాణ అచ్చినంక 24 గంటల కరెంటు అత్తుంది. కాలువలు నిండుగా పారుతున్నయ్. ఎండకాలం పంట ఆఖరి తడి దాకా కాలువల ద్వారా నీళ్లు అత్తున్నయ్. వానకాలం, ఎసంగి పంటలు మంచిగా పండుతున్నయ్. కూరగాయలు, పత్తి పండుతుంది. కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు చాలు అంటున్నరు. ఎద్దు ఎవుసం లేని కాంగ్రెసోళ్లు చెప్పే మాటలను రైతులు నమ్మరు.

**- బూరం మల్లేశం, రైతు, గౌరెడ్డిపేట (పెద్దపల్లి మండలం)**

## 10హెచ్‌పీ మోటర్లు రైతులకు పనికే రావు



10 హెచ్‌పీ మోటర్లు మనం చేసే వ్యవసాయానికి పనికే రావు. అవి పెడితే కరెంట్ ఎంత కాల్తది. ఇదెంత ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. కరెంట్ తీగలు కాలి పోతయ్, కరెంట్ వాడకం పెరుగుతది. బోర్లు ఎండి పోయత్. పొలాలు ఎండి పోతయ్. రేవంత్‌రెడ్డికి ఏవుసం గురించి, కరెంట్ గురించి అస్సలు తెలువది. నేను చిన్నకారు రైతును. ఉన్నపాటి పొలంతో పాటు కొంత మేర కౌలు తీసుకొని సర్కారు ఇచ్చే కరెంట్‌తో మంచిగ పొలం పండించుకుంటున్న. కాంగ్రెస్ నాయకులు 6 గ్యారెంటీల పేరుతోని ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. 10 హెచ్‌పీ బోర్లు పెట్టుకోమ్మంటే మళ్లీ కరెంట్ తిప్పలు తప్పవు. ఇపుడున్న కరెంట్‌తో రాత్రి పంట పొలాల కాడికి పోయే తిప్పలు తప్పినయ్. కరెంట్ మంచిగ రావాలంటే మళ్లీ బీఆర్ఎస్సే రావాలె.

**-సామల నర్సయ్య, రైతు, గంగాపురి (మంథని)**



## భూ రికార్డులు తారుమారైతయ్..

మాకు 15 ఎకరాల భూమి ఉన్నది. వరి, పత్తి, మక్క పంటలు సాగు చేసుకుంటున్నం. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్ కాంగ్రెసోళ్లు వద్దంటున్నరు. వాళ్ల పాలనత్తే భూముల రికార్డులు అస్తవ్యస్తం చేసి రైతులను గోస పెడుతరు. రికార్డులు ఇప్పుడే భద్రంగా ఉన్నయ్. పాత రోజులు మళ్లీ వస్తే రైతులు ఆగమైపోవల్నా. పంట పంటకు వచ్చే పెట్టుబడులు, బీమా సౌకర్యం ఏం గావాలే? రైతుల బ్యాంక్ ఖాతాలో ధాన్యం పైసలు పడయి. రైతు బీమా అందకుండా అయితది. భూముల కిరికిరి పెట్టుకుని పంచాయితీలతో ఎవుసం పక్కనబెట్టి ఆఫీసులు, పోలీస్‌స్టేషన్ల చుట్టూ తింపుతరా? కాంగ్రెస్‌కు ఓట్లేస్తే రైతుల బతుకులు మారుతయా..? ధరణి రద్దు చేస్తే పంట లెక్కలు సక్రమంగా ఉండలేదన్న సాకు సూపి ఎరువులు, విత్తనాలు అందకుండా జేస్తరు. వాటి కోసం మళ్లా చెప్పులు లైన్లో బెట్టి పోలీసోళ్ల దెబ్బలు తినుడు తప్పదు. సర్కార్ రైతు సంక్షేమ పథకాలు అందకుండా కాంగ్రెస్ చూస్తోంది. ఆ పార్టీకి అధికారం ఇవ్వకుండా రైతులు కేసీఆర్‌కు జై కొట్టాలే. కాంగ్రెస్‌ను తరిమి తరిమి కొట్టాలే. ధరణిని ముట్టుకుని రైతుల జోలికి వస్తే సాగనంపాలే.

**- పెర్క రవి, రైతు, బాలరాజ్‌పల్లి(జూలపల్లి)**

# ధరణి జోలికస్తే ఊరుకోం

రద్దు చేస్తమన్న కాంగ్రెస్‌ను మేమే రద్దు చేస్తం

- ఆ పార్టీకి ఈ ఎన్నికల్ల తగిన బుద్ధి చెబుతం
- భూములకు భద్రత కల్పించిన కేసీఆర్‌కే ఓటేస్తం
- బీఆర్ఎస్‌ను కాపాడుకుంటం
- స్పష్టం చేసిన జిల్లా రైతులు

కరీంనగర్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : బీఆర్ఎస్ కాకుండా ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా తమ భూములకు భద్రత లేకుంటా పోతదని, తిరిగి గతంలో అనుభవించిన బాధలు మొదలవుతాయని జిల్లా రైతులు స్పష్టం చేస్తున్నారు. ఎన్నో రోజులు కష్టపడి, అనేక వ్యయప్రయాసలకు ఓర్చుకుని కొత్త రెవెన్యూ చట్టం తెచ్చి తమ భూములకు భద్రత కల్పించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేస్తున్నారు. ఒకప్పుడు తమ భూములకు సంబంధించిన హక్కులు, అధికారాలు ప్రభుత్వం చేతిలో ఉండేవని, కొత్త చట్టం వచ్చిన తర్వాత ఏర్పడి ధరణి కారణంగా ఇప్పుడు తమ భూములపై తమకే అధికారం వచ్చిందని అభిప్రాయపడుతున్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని తీసి బంగాళాఖాతంలో పడేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పే విషయాలపై రైతులు తీవ్రంగా ఆగ్రహిస్తున్నారు. ధరణి ఉండడం వల్లనే ఈ మూడు నాలుగేళ్ల నుంచి భూముల గొడవలు తగ్గాయని అంటున్నారు. యాభై ఏండ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ ఇంత మంచి ఆలోచన ఎందుకు చేయలేక పోయిందని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవస్థను రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు చెప్పిన మరుక్షణమే ఆ పార్టీకి పుట్టగతులు లేకుండా పోయాయని చెబుతున్నారు. ధరణిని తొలగిస్తామని చెప్పే కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరిస్తున్నారు.

## ధరణి పోతే పట్వార్లత్తరు



తెలంగాణ రాక ముందు భూముల రికార్డులు సక్కగుండేవి కాదు. ఏ సమస్య ఉన్నా దళారుల దగ్గరికి పోతే వాళ్లు పట్వార్ల వద్దకు తీసుకెళ్లేవాళ్లు. ఇగ వాళ్లు ఈ కాగితం తెమ్మని..అది తెత్తే ఇంకోటి తెమ్మని నెలలకు నెలలు తింపేటోళ్లు. పైసలిత్తేగానీ పనికాకపోయిది. పనయినా పేర్లో, భూమి వివరాలో తప్పుగా ఎక్కించి కిరికిరి పెట్టేది. ఈ బాధలు గుర్తించిన సీఎం కేసీఆర్ తెలంగాణ అచ్చినంక ధరణి పోర్టల్ తెచ్చిండు. అన్ని రికార్డులను దీనిలోనే ఎక్కించిన్రు. ఏదైనా సమస్య ఉంటే దరఖాస్తు ఇయ్యంగనే ఆన్‌లైన్‌లోనే పరిష్కారం జేత్తున్నరు. కానీ కాంగ్రెస్సోళ్లేమో గింత మంచిగున్న వ్యవస్థను కాలరాత్తం అంటున్నరు. బుద్ధి తక్కువై అడ్డం పొడుగు మాట్లాడుతున్నరు. వాళ్లు అధికారంలోకి రావడం కలనే. కానీ ఒకవేళ గిట్ల వత్తే పట్వారుల మళ్లత్తరు. పాత కథ ముందటికత్తది.

**-బుర్రగడ్డ లచ్చయ్య, కుక్కలగూడూర్ (పాలకుర్తి)**



## ధరణి తీసేస్తే రైతులు ఆగమే

ధరణి పోర్టల్ తీసేస్తే రైతులు ఆగమవుడే. గతంలో రెవెన్యూ సిబ్బంది రికార్డులను ఇష్టారాజ్యంగా రాసేటోళ్లు. ఒకల భూమి ఇంకొకలకు రిజిస్ట్రేషను చేసేటోళ్లు. పాలోళ్లు రెవెన్యూ అధికారులకు లంచాలు ఇచ్చి భూములు పట్టాలు చేయించుకునేటోళ్లు. దీంతో గొడవలు జరిగి పోలీస్ స్టేషన్లు, రెవెన్యూ కార్యాలయాల చుట్టు తిరుగుతుండే. ఇట్లా అనేక సమస్యలు వచ్చేవి. ధరణి వచ్చిన తర్వాత కుటుంబసభ్యులందరూ ఉంటేనే అన్నదమ్ముల భూములు సమానంగా పంపిణీ జరుగుతుంది. రిజిస్ట్రేషన్ కూడా రైతు వేలి ముద్ర ఉంటేనే ఇంకొకరి పేరు మీదకు ఎక్కుతుంది. లంచాలు లేవు, ఏ ఇబ్బంది లేదు. ధరణినే ఉండాలి.

**- కొల్లూరి మధునయ్య, రైతు, కొలనూర్ (ఓదెల)**

## పట్వార్లను తెచ్చి భూములు గుంజుకుంటరు



తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ తెచ్చి రైతుల గోస తీర్చింది. ఆఫీసుల పొంటి తిరుగనవసరం లేకుంటేనే భూమిని కొన్నవాళ్ల మీదికి ఎక్కితున్నరు. వెంటనే మార్పిడి చేసిన కాగితాలు చేతుల పెడుతున్నరు. వారం తిరుగక ముందే పట్టా బుక్కు ఇంటికి వత్తున్నది. గింత మంచిగున్న పద్ధతితో రైతులంద రూ సంతోషంగా ఉన్నరు. కానీ కాంగ్రెసోళ్లు మేం కొత్తది తెత్తమంటున్నరు. పాత కథనే మళ్లా మొదటికి తెత్తమంటున్నరు. పట్వార్లను తెచ్చి ఉన్న భూ ములను గుంజుకోవాలని సుత్తున్నరు. కానీ వారిని రైతులు నమ్మడం లేదు. కచ్చితంగా మాకు

**-మబ్బు శంకర్ రైతు, బేగంపేట (రామగిరి)**

## కౌలుదారు కాలమత్తే కష్టమే..



భూమి కౌలుకు ఇస్తే రాత పూర్వకంగా కౌలు ఒప్పందం చేసుకోవాలని చట్టం తేస్తే ఏట్లా,, పట్టాదారులు ఎవ్వరు ఇట్ల ఎందుకు ఇస్తారు. ఇట్లయితే రాత్రికి రాత్రే వాళ్ల పొంట అయ్యే ప్రమాదముంటది. ధరణి రద్దుచేసి, కౌల్దార్ చట్టాలు తేస్తే తీవ్ర నష్టం వాటిల్లుతుంది. 56 కాలాలతో పాత పద్ధతి తెస్తే రైతులు భూమి హక్కులను కో ల్పోతారు. ప్రభు త్వం ఇచ్చే రైతుబంధు లాంటి పథకాలుకూడా అందవు. కాంగ్రెస్ తెలివితక్కువ నిర్ణయాలు రైతుల పాలిట శాపాలుగా మరుతా యి. ఇప్పడు ముఖ్యమంత్రి కేసీఆర్ తెచ్చిన ధరణితో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సాఫీ గా, రైతులకు మంచి సౌలత్ ఉన్నది. ఉన్న పథకాలను ఊడగొట్టే కాంగ్రెస్‌ను రైతులెవరూ నమ్మరు.

**- నలిమెల సుధాకర్, కుక్కలగూడూర్ (పాలకుర్తి)**

